PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :180 | పేజీలు : 8 | వెల రూ.5 | ఆదివారం. 19.07.2026

ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh




• అంతరిక్షంలో నవశకం

# విక్రమ్.. సక్సెస్!

## నింగిలోకి దూసుకెళ్లిన ప్రైవేటు రాకెట్

- విక్రమ్-1 తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ ప్రయోగం
- హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ ఘనత
- కక్ష్యలోకి ఐదు పేలోడ్‌లు, ప్రధాని మోదీ ప్రత్యేక పోస్ట్‌కార్డు
- శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు
- తెలంగాణకు గర్వకారణం అని కొనియాడిన సీఎం రేవంత్ రెడ్డి

భారత అంతరిక్ష రంగంలో మరో చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ స్పేస్‌టెక్ సంస్థ స్కైరూట్ ఏరోస్పేస్ రూపొందించిన తొలి ఆర్బిటల్ ప్రయోగ వాహకం 'విక్రమ్ 1' శని వారం శ్రీహరికోటలోని సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం (షార్) నుంచి విజయవంతంగా నింగిలోకి దూసుకెళ్లింది. భారత అంతరిక్ష ప్రయోగాల్లో ప్రైవేటు రంగం సత్తా చాటుతూ దేశ అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికింది. మధ్యాహ్నం 12.05 గంటలకు జరిగిన ఈ ప్రయోగానికి ముందు ఇంధన వ్యవస్థలో తలెత్తిన సాంకేతిక సమస్యను శాస్త్రవేత్తలు వెంటనే గుర్తించి సరిచేయడంతో, సుమారు 35 నిమిషాల ఆలస్యంగా రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు.

### అంతరిక్షంలోకి మోదీ పోస్ట్‌కార్డు

'మిషన్ ఆగమన్' పేరుతో చేపట్టిన ఈ ప్రయోగంలో ఐదు సాంకేతిక పేలోడ్‌లతో పాటు ప్రధాని నరేంద్ర మోదీ స్వహస్తాలతో 'వందే మాతరం' అని రాసిన ప్రత్యేక పోస్ట్‌కార్డును కూడా అంతరిక్షంలోకి పంపారు. అలాగే కాస్మోస్ డైమండ్స్ రూపొందించిన 'కాస్మిక్ బ్లూమ్' కళాఖండం, విక్రమ్ 1 సూక్ష్మ నమూనా, దానిపై చెక్కిన సర్ సి.వి. రామన్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వంటి మహనీయుల సూక్ష్మ చిత్రాలు కూడా ప్రయాణించాయి. స్కైరూట్ బృందం, ఇస్రో మాజీ ఛైర్మన్లు, శాస్త్రవేత్తలు, భారతీయ వ్యోమగాములు రాసిన డజన్ల కొద్దీ చేతిరాత పోస్ట్‌కార్డులను ప్రత్యేక పేలోడ్ బాక్స్‌లో పంపించారు.

### హైదరాబాద్ స్టార్టప్ నుంచి అంతరిక్ష విజయగాథ

ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, నాగ భరత్ డాకా 2018లో స్కైరూట్ ఏరోస్పేస్‌ను స్థాపించారు. తక్కువ వ్యయంతో చిన్న ఉపగ్రహాల ప్రయోగ సేవలు అందించడమే లక్ష్యంగా ప్రారంభమైన ఈ సంస్థ, 2022లో 'విక్రమ్‌ఎస్' సబ్ ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించి తొలి భారతీయ ప్రైవేట్ రాకెట్ సంస్థగా గుర్తింపు పొందింది. ఇప్పుడు విక్రమ్ 1 విజయంతో భారత ప్రైవేట్ అంతరిక్ష రంగాన్ని ఆర్బిటల్ ప్రయోగాల దశలోకి తీసుకెళ్లింది.

### మిషన్ ఆగమన్‌తో కొత్త శకం

'మిషన్ ఆగమన్' పేరుతో నిర్వహించిన ఈ ప్రయోగంలో గ్రహాస్పేస్, కాస్మోసెర్వ్, డీక్యూబ్ సంస్థలకు చెందిన సాంకేతిక పేలోడ్‌లతో పాటు స్కైరూట్ అభివృద్ధి చేసిన 'స్కోప్' పేలోడ్‌ను కూడా కక్ష్యలోకి పంపారు. ఈ ప్రయోగం ద్వారా ప్రొపల్షన్, స్టేజ్ సెపరేషన్, గైడెన్స్, నావిగేషన్, కంట్రోల్ వ్యవస్థల పనితీరును పరీక్షించి, భవిష్యత్ వాణిజ్య ప్రయోగాలకు అవసరమైన సాంకేతిక సమాచారాన్ని సేకరించనున్నారు. సుమారు ఏడంతస్తుల భవనం ఎత్తున్న విక్రమ్ 1 పూర్తిగా కార్బన్ కాంపోజిట్ నిర్మాణంతో రూపొందింది. దేశీయంగా అభివృద్ధి చేసిన 3డీ ప్రింటెడ్ ఇంజిన్లు, ఘన ఇంధన బూస్టర్లతో పనిచేసే ఈ రాకెట్ 350 కిలోల వరకు ఉపగ్రహాలను 450 కిలోమీటర్ల ఎత్తులోని లో ఎర్త్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టే సామర్థ్యాన్ని కలిగి ఉంది.

### ప్రయోగాన్ని వీక్షించిన లోకేశ్

ఈ ప్రయోగాన్ని ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తన కుమారుడు దేవాన్ష్‌తో కలిసి శ్రీహరికోటలో ప్రత్యక్షంగా వీక్షించారు. ఇస్రో మాజీ ఛైర్మన్లు, సీనియర్ శాస్త్రవేత్తలు తదితరులు కూడా కార్యక్రమానికి హాజరయ్యారు.









### శాస్త్రవేత్తలకు ప్రధాని అభినందనలు

విక్రమ్ 1 విజయంపై ప్రధాని నరేంద్ర మోదీ స్కైరూట్ శాస్త్రవేత్తలకు ఫోన్ చేసి అభినందనలు తెలిపారు. ఈ విజయం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో ప్రైవేటు సంస్థలకు అవకాశాలు కల్పించిన నిర్ణయం సత్ఫలితాలు ఇస్తోందని, ఒకప్పుడు వ్యక్తమైన సందేహాలను స్కైరూట్ పటాపంచలు చేసిందని ప్రశంసించారు. త్వరలోనే స్కైరూట్ బృందాన్ని కలుస్తానని తెలిపారు.

### 'ప్రధాని ప్రోత్సాహమే విజయానికి బలం'

ప్రధాని మోదీ ప్రోత్సాహంతోనే భారత ప్రైవేటు అంతరిక్ష రంగానికి కొత్త దిశ లభించిందని స్కైరూట్ సీఈవో పేర్కొన్నారు. 2018లో సంస్థ ప్రారంభించినప్పుడు అనుకూల వాతావరణం లేకపోయినా, నేడు పూర్తి స్వదేశీ సాంకేతికతతో తొలి ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించడం గర్వకారణమన్నారు. తమ బృందం సగటు వయస్సు కేవలం 28 సంవత్సరాలేనని వెల్లడించారు.

### తెలంగాణకు గర్వకారణం : సీఎం రేవంత్ రెడ్డి

విక్రమ్ 1 విజయవంతమైన ప్రయోగంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్కైరూట్ ఏరోస్పేస్ బృందానికి అభినందనలు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ సాధించిన ఈ ఘనత తెలంగాణకే కాకుండా దేశానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఏప్రిల్‌లో స్కైరూట్ సంస్థను సందర్శించిన విషయాన్ని గుర్తుచేసుకుంటూ, విక్రమ్ 1 ఫ్లైట్ హార్డ్‌వేర్‌ను శ్రీహరికోటకు తరలించే కార్యక్రమాన్ని తానే ప్రారంభించానని తెలిపారు. అంతరిక్ష, ఏరోస్పేస్ రంగాల్లో ప్రపంచస్థాయి కేంద్రంగా తెలంగాణ ఎదగడానికి ఈ విజయం కీలక మైలురాయిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# తెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలపై ఉక్కుపాదం..

## కఠిన చట్టానికి సీఎం రేవంత్ గ్రీన్ సిగ్నల్



హైదరాబాద్, జులై 18: ప్రభాత సూర్యుడుతెలంగాణలో ఆహార, ఔషధ కల్తీలను పూర్తిగా అరికట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీల నియంత్రణపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కల్తీ ఆహారం, నకిలీ ఔషధాల వల్ల ప్రజల ఆరోగ్యం తీవ్ర ప్రమాదంలో పడుతోందని సీఎం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కల్తీకి సంబంధించిన సమాచారాన్ని ప్రజలు నేరుగా ప్రభుత్వానికి చేరవేసేలా ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్‌ను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చే విజిల్ బ్లోయర్ల వ్యవస్థను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అథారిటీ చట్టంపై అసెంబ్లీలో సమగ్ర చర్చ నిర్వహించి, ప్రజల అభిప్రాయాలను సేకరించిన అనంతరం బిల్లుకు తుది రూపం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. కల్తీల నియంత్రణలో ప్రపంచంలోని వివిధ దేశాల్లో అమలవుతున్న చట్టాలు, విధానాలను అధ్యయనం చేసి వాటిలో ఉత్తమ పద్ధతులను తెలంగాణలో అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో 'క్యూర్' ప్రాంతంలో పైలట్ ప్రాజెక్టుగా ఈ వ్యవస్థను అమలు చేసి, అనంతరం రాష్ట్రవ్యాప్తంగా విస్తరించనున్నట్లు తెలిపింది. సేంద్రియ ఉత్పత్తుల ధృవీకరణకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించడంపైనా ప్రభుత్వం దృష్టి సారించింది. రసాయన అవశేషాలు, కల్తీ కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడుతోందని సీఎం పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, కల్తీలకు పాల్పడే వారిపై ఇకపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతోంది.




# అనుమానిత ఉగ్రవాదుల కేసులో ఏటీఎస్ సంచలన విషయాలు వెల్లడి..




అహ్మదాబాద్, ప్రభాత సూర్యుడు:గుజరాత్‌లో శుక్రవారం జైషే మహ్మద్‌కు చెందిన ఐదుగురు అనుమానిత ఉగ్రవాదులను గుజరాత్ యాంటీ టెర్రరిజం స్క్వాడ్ (ఏటీఎస్) అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసులో ఏటీఎస్ తాజాగా సంచలన విషయాలను వెల్లడించింది. దేశంలో భారీ దాడులకు నిందితులు పథకం రచించినట్లు తెలుపుతూ.. కేసు దర్యాప్తునకు సంబంధించిన పలు కీలక విషయాలను వెల్లడించింది. అరెస్టయిన నిందితుల్లో ఇద్దరు జమ్మూకశ్మీర్‌కు వెళ్లి శిక్షణ తీసుకున్నట్లు ఏటీఎస్ అధికారులు తెలిపారు. ఏకే-47 అసాల్ట్ రైఫిల్ వినియోగం, పేలుడు పదార్థాలు, విషవాయువుల తయారీ సహా మొత్తం 40 రకాల ఉగ్ర నైపుణ్యాల్లో శిక్షణ తీసుకున్నట్లు వెల్లడించారు. వీటిల్లో ముఖ్యంగా అత్యంత ప్రమాదకరమైన బాంబుల తయారీతో పాటు, సాధారణ సేంద్రియ పదార్థాలను ఉపయోగించి ప్రాణాంతక కార్బన్ మోనాక్సైడ్ వాయువును తయారు చేసే విధానాలనూ వీరు నేర్చుకున్నట్లు తెలిపారు.

# 70 వేల ఉద్యోగాలు ఇచ్చినట్టు నిరూపిస్తే రాజకీయాల నుంచి వైదొలుగుతా: కేటీఆర్



హైదరాబాద్,ప్రభాత సూర్యుడుయువ గళాలు గర్జిస్తే కుర్చీలు కూలిపోతాయి .. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇప్పటి నుంచి మరో లెక్క అని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ యువ సంగ్రామ సదస్సులో ఆయన మాట్లాడారు. యూత్ డిక్లరేషన్ పేరిట మోసం చేసిన కాంగ్రెస్ నేతలకు డెత్ డిక్లరేషన్ ఇవ్వాలని ఘాటుగా విమర్శించారు. "తెలంగాణ ఉద్యమంలో వేల మంది విద్యార్థులను చంపిన పార్టీ కాంగ్రెస్. జిత్తులమారి నక్కలాంటి కాంగ్రెస్ పార్టీ యువతను మోసం చేసింది. యువతరంతో పెట్టుకుంటే తరాలపాటు పుట్టగతులు లేకుండా పోతారు. యూత్ డిక్లరేషన్‌లో రాహుల్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి.

# యువ సంగ్రామ సదస్సుకు ఇనాంగూడ నుంచి యువత భారీ తరలింపు

**– సర్పంచ్ దేశారం రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా బయలుదేరిన యువకులు**



అబ్దుల్లాపూర్‌మెట్ -- ప్రభాత సూర్యుడుసరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ యువ సంగ్రామ సదస్సుకు అబ్దుల్లాపూర్‌మెట్ మండలం ఇనాంగూడ గ్రామం నుంచి యువత పెద్ద సంఖ్యలో తరలివెళ్లింది. గ్రామ సర్పంచ్ దేశారం రాఘవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో యువకులు ఉత్సాహంగా సదస్సుకు బయలుదేరారు. ఈ సందర్భంగా రాఘవేందర్ గౌడ్ మాట్లాడుతూ, యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, సామాజిక బాధ్యతలపై యువతలో చైతన్యం కల్పించడమే యువ సంగ్రామ సదస్సు ప్రధాన ఉద్దేశమని అన్నారు. యువత రాజకీయాలు, ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకొని సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఇనాంగూడ గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో యువత స్వచ్ఛందంగా పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాముకాటు బాధితులకు 108లో ఉచిత యాంటీ స్నేక్ వెనం ఇంజెక్షన్ అందుబాటులో ఉంది

**బూరుగుపల్లి గ్రామ 7వ వార్డు సభ్యుడు లిఖిత్ సాయి**


ప్రభాత సూర్యుడు – సిద్దిపేట అర్బన్ పాముకాటు ఘటనలు చోటుచేసుకునే నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బూరుగుపల్లి గ్రామ 7వ వార్డు సభ్యుడు లిఖిత్ సాయి సూచించారు. పాముకాటుకు అవసరమైన యాంటీ స్నేక్ వెనం ఇంజెక్షన్ ప్రస్తుతం 108 అంబులెన్స్ సేవల్లో అందుబాటులో ఉందని తెలిపారు. ఎవరికైనా పాము కరిచిన వెంటనే ఆలస్యం చేయకుండా 108కు ఫోన్ చేస్తే, అత్యవసర వైద్య సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక చికిత్సతో పాటు అవసరమైన ఇంజెక్షన్ అందించి, అనంతరం ఆసుపత్రికి తరలిస్తారని వివరించారు. పాముకాటు జరిగినప్పుడు స్థానికంగా నాటు వైద్యం లేదా అపోహలను నమ్మకుండా వెంటనే 108 సేవలను వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.






# ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మంత్రి

హైదరాబాద్ । ప్రభాత సూర్యుడు జులై 18:ప్రజాకవి డాక్టర్ అందెశ్రీ (అందె ఎల్లయ్య) జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, విజ్ఞాన సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసి ప్రముఖ సాహితీవేత్తకు తన ప్రగాఢ నివాళిని తెలియజేశారు. మంత్రి విడుదల చేసిన సందేశంలో, తెలంగాణ ఆత్మను పదాల్లో పలికించిన మహోన్నత కవి డాక్టర్ అందెశ్రీని స్మరించుకున్నారు. “జయ జయహే తెలంగాణ” గీతంతో తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన ఆయన, తెలంగాణ భాష, సంస్కృతి, ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడని కొనియాడారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని, ప్రజల భావోద్వేగాలను తన సాహిత్యం ద్వారా ప్రతిబింబించిన డాక్టర్ అందెశ్రీ సేవలు చిరస్మరణీయమని మంత్రి పేర్కొన్నారు. భావితరాలకు ఆయన రచనలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని అన్నారు. డాక్టర్ అందెశ్రీ జయంతి సందర్భంగా ఆయనకు మంత్రి దామోదర్ రాజనర్సింహ హృదయపూర్వకంగా ఘన నివాళులు అర్పించారు.




# ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరుపై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

ప్రభాత సూర్యుడు, హైదరాబాద్ । జూలై 18, 2026:రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ శనివారం హైదరాబాద్‌లోని వెంగళరావు నగర్‌లో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ (IFW) లో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (DME) పరిధిలోని 47 ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ (TVVP) పరిధిలోని 100 పడకలు లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన 40 ఏరియా ఆసుపత్రుల సూపరింటెండెంట్లు హాజరయ్యారు. సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల బలోపేతం, వైద్యులు, మందులు, వైద్య పరికరాల అందుబాటు, రోగులకు మెరుగైన సేవలు, అలాగే ప్రభుత్వ ఆరోగ్య పథకాల సమర్థవంతమైన అమలుపై మంత్రి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో IIHF గవర్నింగ్ కౌన్సిల్ చైర్‌పర్సన్ డా. కవితా రెడ్డి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్. చొంగ్తు, TGMSIDC మేనేజింగ్ డైరెక్టర్ డా. గౌరవ్ ఉప్పల్, రాజీవ్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ సీఈఓ హనుమంతు, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా. నరేంద్ర కుమార్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డా. రవీందర్ నాయక్, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ఆసుపత్రుల సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉప్పల్, జూలై 18 ప్రభాత సూర్యుడురామంతాపూర్ యాదవ సంఘం ఆధ్వర్యంలో స్థానిక యాదవ సంఘం ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అపోలో సంస్థ సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో కొలెస్ట్రాల్, రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, దంత, కంటి, వినికిడి పరీక్షలతో పాటు స్త్రీరోగ నిపుణుల సలహాలు, వైద్యుల సూచన మేరకు ఈసీజీ, ఆడియోమెట్రీ పరీక్షలు, జనరల్ ఫిజీషియన్ సంప్రదింపులు ఉచితంగా అందించారు. శిబిరంలో 250 మందికి పైగా ప్రజలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ యాదవ సంఘం గౌరవ అధ్యక్షులు సర్వ బాబు యాదవ్, అధ్యక్షులు పింజర్ల రఘు యాదవ్, ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, ఉపాధ్యక్షులు సర్వ సత్తయ్య యాదవ్, మావిళ్ల రాములు యాదవ్, గడ్డం సత్యనారాయణ యాదవ్, కోశాధికారి రాము యాదవ్, ఆర్గనైజర్ సెక్రటరీ ఆనంద్ యాదవ్, బత్తుల వినోద్ యాదవ్, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



మంచిర్యాల, జూలై 18 ప్రభాత సూర్యుడు కోర్టు విధుల నిర్వహణలో నాణ్యత పెంచి, కేసుల్లో శిక్షల శాతాన్ని మరింత మెరుగుపర్చేందుకు కోర్టు డ్యూటీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా సూచించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కోర్టు డ్యూటీ, కోర్టు లైజనింగ్ పోలీసు అధికారులతో శనివారం సీపీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. సమన్లు, నాన్ బెయిలబుల్ వారెంట్లు (ఎన్‌బీడబ్ల్యూలు), ఇతర వారెంట్ల అమలును వేగవంతం చేయాలని, సాక్షులను సకాలంలో కోర్టుకు హాజరుపరిచి వారికి న్యాయ ప్రక్రియపై ముందస్తు అవగాహన కల్పించాలని ఆదేశించారు. దర్యాప్తు అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే కేసుల్లో శిక్షల శాతం పెరుగుతుందని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన అధికారులను ప్రతి నెల గుర్తించి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం పలు కేసుల్లో శిక్షలు పడడంలో కీలక పాత్ర పోషించిన కోర్టు డ్యూటీ సిబ్బందిని శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, సీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్లు అనిల్‌కుమార్, బాబురావు, ఎస్ఐ వినీత, కోర్టు డ్యూటీ సిబ్బంది, కోర్టు లైజనింగ్ అధికారులు పాల్గొన్నారు.

# సామాన్యుడిలా ఎంపీ రఘురాం రెడ్డి

**తోపుడు బండి వద్ద టిఫిన్, టీ స్టాల్ వద్ద చాయ్!**



ఉమ్మడి భద్రాద్రి కొత్తగూడెం ప్రభాత సూర్యుడుఅశ్వరావుపేటదమ్మపేట ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి తనదైన శైలిలో సామాన్యులతో తరచూ మమేకమవుతారు. శనివారం అశ్వరావుపేట నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయన దమ్మపేట మండలం మందలపల్లి గ్రామం మీదుగా వెళ్తుండగా..దారి పక్కన ఉన్న ఒక చిన్న తోపుడు బండి వద్ద వాహనాన్ని ఆపించారు. అక్కడ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి వేడివేడి ఇడ్లీ, వడలను రుచి చూశారు. టిఫిన్ తిన్న అనంతరం ఎంపీ స్వయంగా ఆ మహిళా విక్రేత వద్దకు వెళ్లి, “ఇడ్లీ చాలా బాగుందమ్మా” అని మెచ్చుకున్నారు. ఎంపీ నోట ఆ మాట విన్న ఆ మహిళా చిరు వ్యాపారి ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. చాయ్ తాగుతూ. కార్యకర్తలతో ముచ్చట్లుఅనంతరం పలు గ్రామాల్లో పర్యటించిన ఎంపీ, అశ్వరావుపేట చేరుకున్నారు. అక్కడ స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని టీ స్టాల్ వద్ద వాహనాన్ని నిలిపి,సాధారణ వ్యక్తిలా అక్కడికి వెళ్లి చాయ్ తాగారు. పార్టీ శ్రేణులు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో సరదాగా ముచ్చటించారు.?ప్రజా ప్రతినిధిగా ఉండి కూడా ఎలాంటి హంగూ ఆర్భాటాలు లేకుండా..అందరితో కలిసిపోతూ.. ఇలా కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకోవడం పట్ల పార్టీ శ్రేణులు,స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంపీ వంశీకృష్ణ



జన్నారం, జూలై 18 ప్రభాత సూర్యుడు దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామంలో ఇటీవల విషాద ఘటనలు ఎదుర్కొన్న దుర్గం పోషం, గూడ మల్లేష్ కుటుంబాలను శనివారం పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చిన ఆయన, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబాలకు అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యను మెరుగు పరచడం ప్రభుత్వం లక్ష్యం

రంగారెడ్డి జిల్లా18 ప్రభాత సూర్యుడు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వ రంగ



సంస్థలు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను దేశంలోనే అత్యుత్తమ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మహ్మద్ అజహరుద్దీన్ తెలిపారు. శనివారం రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మంత్రి సందర్శించి పాఠశాలలోని విద్యా, క్రీడా, మౌలిక వసతులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమై ప్లేగ్రౌండ్‌లో కాసేపు క్రికెట్ ఆడారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యార్థుల మధ్య ఉండటం ఎంతో ఆనందంగా ఉందని, ఆధునిక సౌకర్యాలతో కూడిన ఈ పాఠశాలను చూసి సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో అత్యాధునిక విద్యా వాతావరణం, డిజిటల్ తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, విశాలమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడా సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. తమ చిన్నతనంలో ఇలాంటి సౌకర్యాలు లేకపోయినా కష్టపడి చదివి ఎదిగామని, ప్రస్తుతం విద్యార్థులకు లభిస్తున్న అవకాశాలను పూర్తిగా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం అవసరమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించాలని, తల్లిదండ్రుల ఆశలు, త్యాగాలను గుర్తుంచుకోవాలని, ఓటమిని చూసి నిరాశ చెందకుండా నిరంతర సాధనతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో ఏర్పడే స్నేహాలు జీవితాంతం నిలుస్తాయని, పరస్పర గౌరవం, సహకారం, ముఖ్యంగా బాలికలను గౌరవించే సంస్కారాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విజయం అనేది ఒక్కరోజులో రాదని, ఉన్నత స్థాయికి చేరుకున్న తర్వాత కూడా వినయాన్ని కోల్పోకుండా నిరాడంబరంగా ఉండటమే నిజమైన గొప్పతనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుంచి భవిష్యత్తులో వైద్యులు, ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు, క్రీడాకారులు, పరిపాలనా అధికారులు తయారై రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ కిరణ్మయి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని బలోపేతం చేస్తూ డైట్ ఛార్జీల పెంపు, విద్యార్థులకు పోషకాహారాన్ని అందించడం వంటి చర్యలు చేపట్టిందన్నారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్ విధానం ద్వారా ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే క్యాంపస్‌లో నాణ్యమైన విద్యను అందించేలా ఆధునిక మౌలిక వసతులతో కూడిన పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తమకు లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని కృతజ్ఞతాభావంతో చదువుకోవాలని సూచించారు. విజయం అంటే కేవలం పరీక్షల్లో మంచి మార్కులు సాధించడం మాత్రమే కాదని, ఎంచుకున్న ప్రతి రంగంలో అత్యున్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతో శ్రమించాలని చెప్పారు. ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిరంతర కృషితో ప్రతి విద్యార్థి రాష్ట్రానికి, దేశానికి గర్వకారణం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఆర్డీఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి నవీన్ కుమార్ రెడ్డి, మంచాల్ తహశీల్దార్, ఆరుట్ల సర్పంచ్ శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరిధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక






## సెట్స్ లో రూల్స్ అందరికీ ఒకేలా!



పరిశ్రమలో షూటింగ్ వేళల గురించి జరుగుతోన్న చర్చలు ఓ కొత్త మలుపు తీసుకుంటున్నాయి. సాధారణంగా అసిస్టెంట్ డైరెక్టర్లు, టెక్నీషియన్లు గంటల తరబడి పనిచేస్తుంటారు. పరిశ్రమలో షూటింగ్ వేళల గురించి జరుగుతోన్న చర్చలు ఓ కొత్త మలుపు తీసుకుంటున్నాయి. సాధారణంగా అసిస్టెంట్ డైరెక్టర్లు, టెక్నీషియన్లు గంటల తరబడి పనిచేస్తుంటారు. అయితే నటి తిలోత్తమ షోమ్ తాజాగా చేసిన వ్యాఖ్యలు పరిశ్రమలో అసమానతలను బయట పెడుతున్నాయి. ఎనిమిది గంటల పని షిఫ్ట్ గురించి జరుగుతున్న చర్చల నేపథ్యంలో సీనియర్ నటీనటులు పని చేసే వేళల గురించి చేసిన విశ్లేషణ చర్చనీయాంశంగా మారింది. తిలోత్తమ షోమ్ అభిప్రాయం ప్రకారం.. పరిశ్రమలో పని వేళల విషయంలో ఓ వింతైన వైఖరి కనిపిస్తోంది చాలా మంది సీనియర్ కళాకారులు రోజుకు ఎనిమిది గంటల కంటే తక్కువ సమయమే పని చేస్తున్నారని, కానీ ఆ విషయంపై ఎవరూ బహిరంగంగా మాట్లాడరని పేర్కొన్నారు. జూనియర్ కళాకారులు, సాంకేతిక నిపుణులు సుదీర్ఘ పని వేళలతో ఇబ్బందులు పడుతుంటే? అగ్రశ్రేణి నటులకు లభించే సౌలభ్యాలు మాత్రం భిన్నంగా ఉండటం చర్చకు దారితీస్తోంది. ఈ వ్యత్యాసానికి ప్రధాన కారణం ఇండస్ట్రీలో ఉన్న స్టార్ కల్చర్ .. వారికున్న స్టార్ డమ్ అని చెప్పొచ్చు. స్టార్ హీరోలు .. సీనియర్ నటీనటులు సెట్‌కు ఆలస్యంగా రావడం లేదా నిర్ణీత సమయం కంటే ముందే వెళ్ళిపోవడం అనేది సాధారణ ప్రక్రియగా మారిపోయింది. దీనిని దర్శక, నిర్మాతలు కూడా స్టార్ల సౌకర్యం కోసం భరిస్తున్నారు. అయితే ఇదే విషయాన్ని సాధారణ నటులు లేదా ఇతర సిబ్బంది విషయంలో ఆశించడం అసాధ్యంగా మారుతోంది. కళాకారుల మధ్య పని వేళల్లో ఉండే ఈ తేడాలు వ్యక్తిగత ప్రాధాన్యత మాత్రమే కాదు. అది పరిశ్రమలోని అధికారిక క్రమాన్ని కూడా ప్రతిబింబిస్తోంది. తిలోత్తమ షోమ్ ఈ విషయాన్ని ఎత్తిచూపడం వెనుక సమాన పని-సమాన గౌరవం అనే భావన బలంగా కనిపిస్తుంది. ఒక సినిమా విజయవంతం కావడానికి అందరి కృషి అవసరమని గుర్తించి నప్పుడు పని వేళల విషయంలో అందరికీ ఒకే రకమైన మానవీయ దృక్పథం ఉండాలని తిలొత్తమ ఉద్దేశంగా చెప్పుకొచ్చారు. పరిశ్రమలో వస్తోన్న ఈ మార్పులు పని పరిస్థితులను మెరుగు పరుచుకోవడంలో భాగంగా చూడాలి. కేవలం అగ్ర నటుల సౌకర్యాలకే పరిమితం కాకుండా సెట్‌లోని ప్రతి ఒక్కరి శ్రమను గుర్తించడం ద్వారానే ఆరోగ్యకరమైన పని వాతావరణం ఏర్పడుతుంది.

## ప్రభాస్ 'ఫౌజీ' రూట్ క్లియర్.. ఇద్దరు మెగాస్టార్‌లతో క్లాష్ లేనట్టేనా?

టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమా విడుదల తేదీని ఇటీవల అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ పీరియాడిక్ యాక్షన్ డ్రామా 'ఫౌజీ' సినిమా విడుదల తేదీని ఇటీవల అధికారికంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. మైత్రి మూవీ మేకర్స్- టిసిరీస్ సంయుక్తంగా నిర్మించిన ఈ భారీ చిత్రం 2026 డిసెంబర్ 3న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ప్రభాస్ కోసం ఈ తేదీని ఎలాంటి క్లాష్ లేకుండా ఒక పద్ధతి ప్రకారం తెలివిగా నిర్ణయించారా? అంటే.... ట్రేడ్ వర్గాల విశ్లేషణ ఇలా ఉంది. డిసెంబర్ మొదటివారంలో ఈ భారీ క్రేజీ ప్రాజెక్ట్‌కు ఇటు టాలీవుడ్ లేదా అటు బాలీవుడ్ అగ్ర హీరోల నుంచి పెద్దగా పోటీ ఉండే అవకాశం లేదని విశ్లేషిస్తున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సోషియో-ఫాంటసీ చిత్రం 'విశ్వంభర' విడుదల తేదీ ఇంకా అధికారికంగా ఖరారు కాలేదు.



అయితే ఈ చిత్రాన్ని డిసెంబర్ చివరి వారంలో విడుదల చేసి, క్రిస్మస్ సెలవుల నుండి సంక్రాంతి వరకు వచ్చే లాంగ్ రన్‌ను క్యాష్ చేసుకోవాలని నిర్మాతలు భావిస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అందువల్ల డిసెంబర్ మొదట్లో వచ్చే ప్రభాస్ సినిమాకు చిరు నుండి బాక్సాఫీస్ వద్ద ఎలాంటి పోటీ ఉండకపోవచ్చు.రోవైపు బాలీవుడ్ మెగాస్టార్ షారూఖ్ ఖాన్ నటిస్తున్న హై-వోల్టేజ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ -కింగ్- కూడా డిసెంబర్ రేసులో ఉన్నా.. డిసెంబర్ 24న అంటే మంథ్ ఎండ్ లో రిలీజ్ కానుంది. 'పఠాన్' ఫేమ్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో షారూఖ్‌తో పాటు.. అతడి కుమార్తె సుహానా ఖాన్ డెబ్యూ చేస్తుండటం, దీపికా పదుకోన్, అభిషేక్ బచ్చన్ కీలక పాత్రల్లో నటిస్తుండటంతో ఈ ప్రాజెక్ట్‌పై నార్త్ బెల్ట్‌లో భారీ హైప్ ఉంది. కానీ ఈ సినిమా డిసెంబర్ చివరలో వస్తుండటంతో అంతకంటే మూడు వారాల ముందే డిసెంబర్ 3న వచ్చే -ఫౌజీ- చిత్రానికి బాక్సాఫీస్ పరంగా ఎలాంటి చిక్కులు ఉండవు. ఆ సమయానికే ప్రభాస్ చిత్రం మెజారిటీ వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది. వీటితో పాటు డిసెంబర్ నెలలో మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు థియేటర్లలోకి రాబోతున్నాయి. అమర్ కౌశిక్ దర్శకత్వంలో అలియా భట్, అనిల్ కపూర్, కార్తీక్ ఆర్యన్ ప్రధాన పాత్రల్లో వస్తున్న హారర్- కామెడీ చిత్రం 'చాముండ' డిసెంబర్ 4న విడుదల కానుంది. అయితే ఆలియా సినిమా ప్రభాస్ కి పోటీనిస్తుందని ఎవరూ భావించడం లేదు. అలాగే టాలీవుడ్ ట్యాలెంటెడ్ హీరో విజయ్ దేవరకొండ నటిస్తున్న 'రౌడీ జనార్దన' కూడా డిసెంబర్ లోనే విడుదలకు సిద్ధమవుతున్నా.. ఈ సినిమా అధికారిక తేదీ ఇంకా ఖరారు కావాల్సి ఉంది. అయితే యానిమేషన్ ఫ్రాంచైజీలో వస్తున్న మైథలాజికల్ ఎపిక్ -మహావతార్- చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా రానుంది. దీని మొదటి భాగం విజయం కారణంగా సీక్వెల్ కి మంచి క్రేజ్ ఉండటం వల్ల యానిమేటెడ్ కేటగిరీలో ఈ చిత్రం ఒక్కటే 'ఫౌజీ' లాంగ్ రన్‌కు స్వల్ప పోటీని ఇచ్చే అవకాశం ఉంది. ాశ్రీంశీ =ఝు - స్టార్ సింగర్ పీరియడ్స్ విషయంలో క్యాన్సర్ అపోహ!. టాలీవుడ్ నుంచి ప్రభాస్ -ఫౌజీ- చిత్రానికి పెద్ద కాంపిటీషన్ ఏదీ లేనట్టేనని స్పష్టమవుతోంది. ఆల్మోస్ట్ సోలోగానే బాక్సాఫీస్ బరిలోకి దిగుతున్న ప్రభాస్ డిసెంబర్ మొదటి రెండు వారాల పాటు థియేటర్లను రూల్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. బాలీవుడ్ - టాలీవుడ్ పెద్ద సినిమాలు డిసెంబర్ మూడో వారం లేదా చివరి వారంలో ప్లాన్ చేసుకోవడం వల్ల .. -ఫౌజీ-కి కలెక్షన్ల పరంగా భారీ అడ్వాంటేజ్ లభించనుంది. హను రాఘవపూడి లాంటి క్లాసిక్ డైరెక్టర్ ప్రభాస్ క్రేజ్‌ను ఉపయోగించుకుని బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి గ్రౌండ్ పక్కాగా సిద్ధమైంది. ఇక -ఫౌజీ- సినిమా విషయానికొస్తే.. దర్శకుడు హను రాఘవపూడి ఈ చిత్రంలో ప్రభాస్‌ను సరికొత్త మేకోవర్‌లో.. ఒక పవర్‌ఫుల్ మిలిటరీ ఆఫీసర్‌గా ఆవిష్కరించబోతున్నారు.

## ఎన్టీఆర్-రుక్మిణి నైట్ షెడ్యూల్.. ఎమోషన్స్ కోసం నీల్ సరికొత్త ప్రయోగం!



అయితే ప్రశాంత్ నీల్ తన మార్క్ సిగ్నేచర్ స్టైల్ అయిన -డార్క్ టోన్- (చీకటి నేపథ్యం) ని ఈ చిత్రంలోనూ అస్సలు విడిచిపెట్టడం లేదు. ప్రస్తుతం తెరకెక్కుతున్న నైట్ షెడ్యూల్‌లో డార్క్ సీన్లను ఆయన ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా, ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న మోస్ట్ అవైటెడ్ పాన్ ఇండియా యాక్షన్ మూవీ -డ్రాగన్-. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలోనే హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో ఒక భారీ నైట్ షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఎన్టీఆర్- రుక్మిణి వసంత్ జంటపై ఈ నైట్ షెడ్యూల్‌లో కీలకమైన సీన్లను చిత్రీకరిస్తున్నారు. అయితే ప్రశాంత్ నీల్ తన మార్క్ సిగ్నేచర్ స్టైల్ అయిన -డార్క్ టోన్- (చీకటి నేపథ్యం) ని ఈ చిత్రంలోనూ అస్సలు విడిచిపెట్టడం లేదు. ప్రస్తుతం తెరకెక్కుతున్న నైట్ షెడ్యూల్‌లో డార్క్ సీన్లను ఆయన ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు సాధారణంగా ప్రశాంత్ నీల్ గత చిత్రాలైన కేజీఎఫ్, సలార్ సినిమాలు వాటిలోని డార్క్ టోన్ కారణంగానే ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా చర్చల్లో నిలిచాయి. ఆయా సినిమాల్లో తీవ్రమైన రక్తపాతం, భారీ యాక్షన్ ఎపిసోడ్స్ కోసం ఈ విజువల్ థీమ్‌ను ఉపయోగించి మెప్పించారు. అయితే ఇప్పుడు -డ్రాగన్- సినిమాలో కేవలం యాక్షన్ సీన్లకే పరిమితం కాకుండా.. హీరో హీరోయిన్ల మధ్య వచ్చే ఎమోషనల్ సీన్లకు కూడా నీల్ తనదైన శైలిలో డార్క్ థీమ్‌ను, చీకటిని అద్భుతంగా ఉపయోగిస్తున్నారు. రామోజీ ఫిలింసిటీలో ప్రస్తుతం హీరో ఎన్టీఆర్, హీరోయిన్ రుక్మిణి మధ్య వచ్చే అత్యంత బలమైన ఎమోషనల్ సీన్స్‌ని ఈ డార్క్ షేడ్స్‌లోనే తెరకెక్కిస్తుండటం విశేషం. ఈ రకమైన డార్క్ టోన్ - డార్క్ కథలలో పాత్రల మధ్య ఇంటెన్సిటీని దర్శకులు మరింత ప్రభావవంతంగా పెంచగలరా? అనే ప్రశ్నకు నీల్ సినిమాలే సమాధానం. నిజానికి డార్క్ నెస్ లేదా నీడతో కూడిన విజువల్స్ స్క్రీన్ పై ఉన్న పాత్రల అంతర్గత సంఘర్షణను, బాధను .. పాత్రలలోని గాంభీర్యాన్ని ప్రేక్షకులకు మరింత బలంగా కనెక్ట్ చేస్తాయి. ప్రశాంత్ నీల్ ఎంచుకునే కథల్లో పాత్రలు ఎప్పుడూ ఒక రకమైన క్రూరమైన, కఠినమైన ప్రపంచంలో బతుకుతుంటాయి. అలాంటి వాతావరణంలో పాత్రల మధ్య ఉండే ఇంటెన్సిటీని, ఎమోషనల్ డెప్త్‌ని ఎలివేట్ చేయడానికి ఈ డార్క్ థీమ్ ఒక పవర్‌ఫుల్ టూల్‌గా ఉపయోగపడుతుంది. ప్రశాంత్ నీల్ ఈ విధమైన డార్క్ థీమ్డ్ కథలను ఎంచుకోవడం వెనుక ఒక బలమైన కారణం ఉంది. ఆయన సృష్టించే కథా ప్రపంచం ఎప్పుడూ నైతికతకు, చట్టానికి దూరంగా ఉండే ఒక ఊహాజనిత సామ్రాజ్యంలా ఉంటుంది. అక్కడ జీవించే పాత్రల మైండ్‌సెట్, వారిలోని ప్రతీకారేచ్ఛ, పట్టుదలను చూపించాలంటే సహజమైన వెలుతురు కంటే ఈ డార్క్ అండ్ టోన్ అత్యంత పర్‌ఫెక్ట్‌గా సూట్ అవుతుంది. అందుకే నీల్ తన ప్రతి సినిమాలోనూ ఒక ప్రత్యేకమైన విజువల్ లాంగ్వేజ్‌ను క్రియేట్ చేయడానికి ఈ కలర్ ప్యాలెట్‌ను నమ్ముకుంటారు. ఇది సినిమాకు ఒక ఇంటెన్సివ్ లో-కీ లుక్‌ని ఇస్తూ ప్రేక్షకుడిని కథలోకి పూర్తిగా లాగేసుకుంటుంది.

## 'రాసాగుమ్మడి' సాంగ్ లాంచ్‌కు టైమ్ ఫిక్స్ చేసిన కొరియన్ కనకరాజు

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు'.




దక్షా నగార్కర్, రితికా నాయక్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఫన్ట్ ఫ్రేమ్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు యువీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమాకు మ్యూజిక్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్నాడు ఈ చిత్రం నుండి ఒక ఫోక్ కార్నివాల్ సాంగ్ 'రాసా గుమ్మడి' గ్రాండ్ లాంచ్ ఈవెంట్‌కు ముహూర్తం ఖరారైంది. ఈ నెల జూలై 19న సాయంత్రం 4 గంటల నుండి అనంతపురంలోని 'వి మెగా థియేటర్'లో ఈ ఈవెంట్‌ను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ పాట సినిమాకు మంచి మాస్ ఊపు తీసుకొస్తుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకుని ప్రమోషన్స్ స్పీడ్ పెంచిన ఈ చిత్రం ఆగస్ట్ 7, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. థమన్ అదిరిపోయే ఫోక్ బీట్స్‌తో రాబోతున్న ఈ పాట సినిమాపై అంచనాలను మరింత పెంచడం ఖాయంగా కనిపిస్తోంది.

## 'ఒడిస్సి' ఉన్నా ఈ వీకెండ్ కూడా అయ్యగారిదే!

తెలుగు సినిమా రీసెంట్ గా జూన్ రిలీజ్ పెద్ది నుంచి మొన్న లెనిన్ వరకు వరుస సినిమాలు మంచి విజయాన్ని అందుకున్నాయి. అయితే గత వారం వచ్చిన అఖిల్ లెనిన్ సినిమా మంచి టాక్ అందుకొని మొదటి వారం రన్ ని సక్సెస్ ఫుల్ గా థియేటర్స్ లో కంప్లీట్ చేసుకుంది. అయితే ఈ




నెక్స్ట్ వీక్ సినిమాలు కూడా లేవు లెనిన్ కి మంచి వసూళ్లు ఇవ్వండి అని నిర్మాత నాగవంశీ చెప్పడం ఆసక్తిగా మారింది అయితే ఈ వారం పలు సినిమాలు ఉన్నాయి. ఇండియన్ ఆడియెన్స్, తెలుగు ఆడియెన్స్ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన హాలీవుడ్ సినిమా 'ఒడిస్సి' తో పాటుగా అరడజను సినిమాలు ఈ వారం థియేటర్స్ లోకి వచ్చాయి. అయినప్పటికీ లీడ్ అయ్యగారికే ఉండొచ్చని చెప్పాలి. ఒడిస్సి మంచి టాక్ తెచ్చుకున్నప్పటికీ రూరల్ మాస్ ఏరియాస్ వంటి చోట్ల అలాంటి సినిమాలు చూసే ఛాన్స్ లేదు. అలాగే మిగతా సినిమాల టాక్ కూడా పెద్దగా ఏమి లేదు, కొన్నైతే వచ్చినట్టుగా కూడా చాలామందికి తెలీదు. సో ఈ వారం కూడా లెనిన్ దే అని చెప్పొచ్చు. అక్కడా ఇక్కడా అని తేడా లేకుండా అన్ని ఏరియాస్ లో లెనిన్ కి మంచి ఆదరణ లభించింది.

## ఆ షో హోస్ట్‌గా నాగార్జున కంటిన్యూ.ఆ రూమర్స్ ఫేక్?

హోస్ట్‌గా కింగ్ నాగార్జున తప్పుకుంటున్నారనే ప్రచారం అటు ఫ్యాన్స్‌లో, ఇటు ఆడియన్స్‌లో గందరగోళం సృష్టించింది. కానీ ఆ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్ అని తేలిపోయింది. ఆ వివరాలు చూద్దాం..తెలుగు బుల్లితెరపై బిగ్గెస్ట్ రియాలిటీ షోగా గుర్తింపు తెచ్చుకున్న 'బిగ్ బాస్' ఇప్పుడు సరికొత్త చరిత్ర సృష్టించేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే 9 సీజన్లు విజయవంతంగా పూర్తి చేసుకుని, ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన ల్యాండ్‌మార్క్ 10వ సీజన్‌లోకి అడుగుపెడుతోంది. అయితే ఈ మైలురాయి సీజన్ ప్రారంభానికి ముందే సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికార్లు చేస్తున్నాయి. హోస్ట్‌గా కింగ్ నాగార్జున తప్పుకుంటున్నారనే ప్రచారం అటు ఫ్యాన్స్‌లో, ఇటు ఆడియన్స్‌లో గందరగోళం సృష్టించింది. కానీ ఆ రూమర్స్ అన్నీ పూర్తిగా ఫేక్ అని తేలిపోయింది. ఆ వివరాలు చూద్దాం.. పుకార్లకు చెక్ - కింగ్ ఈజ్ బ్యాక్: సినిమా బిజీ వల్ల నాగార్జున ఈ సారి బిగ్ బాస్ సీజన్-10 కి హోస్ట్‌గా వ్యవహరించడం లేదంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో కొన్ని ఫేక్ వార్తలు వైరల్ అవుతున్నాయి. ఇక ఇక దీంతో ఈ ల్యాండ్‌మార్క్ సీజన్‌ను ఎవరు నడిపిస్తారనే ఆందోళన ఫ్యాన్స్‌లో మొదలైంది. కానీ వీటన్నిటికీ నిర్వాహకుల వైపు నుండి గట్టి క్లారిటీ వచ్చేసింది. సీజన్-3 నుండి తనదైన స్టైల్‌లో షోను సక్సెస్‌ఫుల్‌గా నడిపిస్తున్న కింగ్ నాగార్జున ఈ 10వ సీజన్‌కు కూడా హోస్ట్‌గా కంటిన్యూ అవుతున్నారు. ఆయన షో నుండి తప్పుకోవడం లేదని మేకర్స్ స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక 10వ సీజన్‌ను గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత గ్రాండ్‌గా డిజైన్ చేస్తున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం సెప్టెంబర్ 6వ తేదీన ఈ ల్యాండ్‌మార్క్ సీజన్ అత్యంత వైభవంగా ప్రారంభం కానుంది. ఇక ఊహించని ట్విస్టులు, సరికొత్త రూపురేఖలతో ఈసారి హౌస్ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతోంది. ఎప్పటిలాగే స్టార్ మా మరియు డిజిటల్ ప్లాట్‌ఫారమ్ జియో హాట్‌స్టార్‌లలో ఈ షో ప్రసారం కానుంది ప్రస్తుతం ఇంటర్నెట్‌లో ఈసారి హౌస్‌లోకి వెళ్లబోయే సెలబ్రిటీల లిస్టుకు సంబంధించి రకరకాల లీకులు వినిపిస్తున్నాయి. ఎవరెవరు వస్తున్నారు అనే దానిపై సోషల్ మీడియాలో ఇప్పటికే పెద్ద చర్చ నడుస్తోంది.



అయితే ఈ కంటెస్టెంట్ల ఎంపిక చివరి దశకు చేరుకుందని, ఆగస్టు మూడో వారంలోనే ఫైనల్ కంటెస్టెంట్ల జాబితాపై పూర్తి స్పష్టత రానుందని తెలుస్తోంది.
ఈసారి సెలబ్రిటీల లైన్ అప్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉండబోతోందని సమాచారం. బిగ్ బాస్ తెలుగు సీజన్-10 కి నాగార్జున హోస్టింగే ప్రధాన ఆకర్షణ కానుంది. ఎలాంటి రూమర్స్ నమ్మాల్సిన అవసరం లేదు, కింగ్ నాగార్జున తన మార్క్ వీకెండ్ పంచ్‌లతో ఆడియన్స్‌ను అలరించడానికి పక్కాగా వస్తున్నారు.
ఒకవైపు సినిమాలు చూసుకుంటూనే, మరోవైపు ఈ ప్రతిష్టాత్మక 10వ సీజన్‌ను హోస్ట్ చేస్తూ సరికొత్త రికార్డుల వేటకు ఆయన సిద్ధమయ్యారు.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555